www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 18 డిసెంబర్ 2025
5
తిరుపతి



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సాదర వీడ్కోలు

ప్రజాశక్తి - రేణిగుంట

తమిళనాడు రాష్ట్రం వేలూరు స్వర్ణదేవాలయాన్ని సందర్శించుకుని తిరుగు ప్రయాణమైన రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు లభించింది. మధ్యాహ్నం 1.55 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వీడ్కోలు పలికారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్.హరి జవహర్ లాల్ ఎక్స్ ఆఫీస్ సెక్రెటరీ రెవెన్యూ (ఎండోమెంట్), షిమోషి బాజ్ పాయ్, డి ఐ జి అనంతపురం రేంజ్, తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.





క్యాంపస్ పరిపాలనా భవనం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

మా తల్లిదండ్రుల పొట్టకొట్టొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్


'మా కుటుంబాలు గడవడానికి ఊతమిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేయొద్దని, పథకాన్ని నిర్వీర్యం చేసి మా తల్లిదండ్రుల పొట్టకొట్టొద్దు' అని ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల రాష్ట్ర కోకన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో పరిపాలనా భవనం ముందు నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నారని అన్నారు. మా ఇళ్లు గడవడానికి ఊతమిచ్చే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే,ఆ ప్రభావం మా చదువులపై పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వినోద్, ప్రెసిడెంట్ నరసన్న, జిల్లా నాయకులు పవిత్ర, తేజ, మాదేశ్వరి, యూనివర్సిటీ నాయకుల షేక్ష, తిరుమలేష్ అనిత, నందిని పాల్గొన్నారు.

శ్రామిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్న సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న శ్రామిక ఉత్సవాల పోస్టర్ ను బుధవారం యశోద నగర్ లోని సిఐటియు కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభల నిర్వహణలో భాగంగా శ్రామిక ఉత్సవాల పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలను డిసెంబర్ 27వ తేదీ నుండి జనవరి రెండో తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలలో సినిమా రంగ ప్రముఖులు, నటులు, రచయితలు ప్రకాష్ రాజ్, గోరేటి వెంకన్న, రాజేంద్రప్రసాద్, సుద్దాల అశోక్ తేజ్, రోహిణి పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి .సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతిలో డిసెంబర్ 19, 20, 21 తేదీలలో వినాయక సాగర్ లో శ్రామిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రామిక ఉత్సవాలను తిలకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేతలు కే వేణుగోపాల్, పి మునిరాజా, పి బుజ్జి, కేఆర్ఎస్ మన్యం, వి ఎస్ మన్యం తదితరులు పాల్గొన్నారు.





రోగుల బంధువులను పరామర్శిస్తున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు


అత్యుత్తమ ఆసుపత్రిగా స్విమ్స్ అభివృద్ధి : టీటీడీ ఛైర్మన్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ను దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బి.ఆర్. నాయుడు వెల్లడించారు. బుధవారం సెంట్రల్ మెడికల్ గోడౌన్, రోగుల సహాయకుల కోసం అదనపు అంతస్తులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ రూ.10.65 కోట్లతో 37 వేల చదరపు అడుగులు విస్తీర్ణంలో మూడు అంతస్తుల్లో సెంట్రల్ మెడికల్ గోడౌన్ ప్రారంభించామని, ఇందులో మెడికల్ స్టోర్లు, జనరల్ స్టోర్లు, కోల్డ్ స్టోరేజ్, ఆపరేషన్ థియేటర్ స్టోర్లు, కార్యాలయాలు, సమావేశ మందిరం ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రూ.4 కోట్ల 40 లక్షల వ్యయంతో 300 మంది రోగుల సహాయకులు వేచివుండేందుకు వీలుగా విశ్రాంతి భవంలోని 2, 3వ అదనపు అంతస్తులను ప్రారంభించినట్టు తెలిపారు. ఇందులో రోగుల సహాయకులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు మరుగుదొడ్లు, లిఫ్టులు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా ఈ రెండు భవనాలలో కల్పించిన సౌకర్యాల గురించి స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వీ కుమార్ చైర్మన్‌కు వివరించారు. శ్రీపద్మావతి ఆసుపత్రి ఎదుట గల మెడికల్ షాపును స్విమ్స్ ఆధ్వర్యంలోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ఆసుపత్రుల్లో రోగులకు మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. అతిత్వరలోనే టిటిడి సహకారంతో స్టాఫ్ క్వార్టర్స్, సెంట్రల్ కిచన్, 350 అదనపు పడకలు, 5 ఆపరేషన్ థియేటర్లు, 5 ఐసియులతో అడ్వాన్స్ క్యాన్సర్ కేర్ సెంటర్ భవనాలను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి బోర్డు సభ్యులు సదాశివరావు, శాంతారాం, నరేష్ కుమార్, టిటిడి జెఈవో వీరబ్రహ్మం, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి.జగదీష్, చీఫ్ ఇంజినీర్ టివి. సత్యనారాయణ, స్విమ్స్(టిటిడి) ఇంజినీర్లు ప్రసాద్, పార్థసారథి, బాలాజి పాల్గొన్నారు.

డిజైనింగ్ లోపాలతో నిండుతున్న రైల్వే అండర్ బ్రిడ్జిలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వర్షాకాలంలో తలెత్తుతున్న సమస్యల గూర్చి తిరుపతి ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. చిన్నపాటి వర్షాలకే కొన్ని అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులకు అసౌకర్యంగా మారడం తోపాటు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి దష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ సమాదనం ఇచ్చారు. దేశవ్యాప్తంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు, సబ్‌వేలలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజ్ వ్యవస్థలు, నీటి మళ్లింపు మార్గాలు, క్రాస్ డ్రైన్లు, జాయింట్ సీలింగ్, ఎంట్రీ వద్ద హంప్‌లు, కవర్ల షెడ్‌లు, అత్యవసర పంపింగ్ ఏర్పాట్లు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అసాధారణ వర్షపాతం సమయంలో ట్రాఫిక్ నిలిపివేయడం, హెచ్చరిక బోర్డులు, గేటు బారియర్లు, వాచ్‌మన్‌ల నియామకం వంటి భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 43 రైల్వే అండర్ బ్రిడ్జిలు ఉన్నాయని, గత వర్షాకాలంలో గూడూరు, రేణిగుంట సెక్షన్ లో చెర్లోపల్లి, కాపుగున్నేరి, రాచగున్నేరి లోని మూడు అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలిచి సమస్య వచ్చిందని, దానిని పంపింగ్ ద్వారా పరిష్కరించినట్లు సమాధానంలో పేర్కొన్నారు. అలాగే తిరుపతి నియోజకవర్గంలో రూ.208 కోట్ల వ్యయంతో ఆరు చోట్ల రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

రేపు నిరసనలకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను నిరసిస్తూ ఈనెల 19న శుక్రవారం జిల్లా, పట్టణ కేంద్రాలలో గాంధీ విగ్రహాల వద్ద సత్యాగ్రహ మౌనదీక్షతో నిరసన తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాంజి) పేరుతో ఉపాధి హామీ పథకానికి రాంరాం పలకుందన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారన్నారు. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ఎంపిలు పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

టీటీడీకి రూ.1.20 కోట్లు విలువైన బ్లేడ్లు విరాళం

ప్రజాశక్తి -తిరుమల

హైదరాబాద్‌కు చెందిన వర్టీస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ శ్రీధర్ బోడుపల్లి బుధవారం టీటీడీకి ఏడాదికి సరిపడా రూ.1.20 కోట్లు విలువైన సిల్వర్ మాక్స్ హాఫ్ బ్లేడ్లలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు బ్లేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భక్తుల తలనీలాలు సమర్పించేందుకు బ్లేడ్ల కోసం టీటీడీ ఏడాదికి రూ.1.16 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. రోజుకు 40 వేల హాఫ్ బ్లేడ్లను కల్యాణకట్టల్లో వినియోగిస్తున్నామన్నారు. ఒక ఏడాదికి టీటీడీకి సరిపడా బ్లేడ్లను విరాళం ఇచ్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని దాతను చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా దాత శ్రీధర్ బోడుపల్లి మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలను దష్టిలో ఉంచుకుని ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా హాఫ్ బ్లేడ్లను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ తమదేనని అన్నారు. ఈ హాఫ్ బ్లేడ్ల వల్ల కల్యాణకట్టలో భక్తులకు తలనీలాలు తీసేందుకు క్షురకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తమ సంస్థ తయారు చేసిన బ్లేడ్లకు యూరప్, అమెరికాతో సహా 52 దేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. 7'ఓ క్లాక్ సంస్థ బ్లేడ్లను కూడా తామే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణకట్ట ఏఈఓ రమాకాంత్ పాల్గొన్నారు.



టిటిడి కల్యాణకట్టకు అవసరమయ్యే బ్లేడ్లను విరాళంగా ఇచ్చిన దాతలు

రుణం తీర్చలేక మనస్థాపంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి పట్టణంలోని ఎస్టీవీ నగర్ హరిజనవాడలో నివాసం ఉంటున్న మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ మల్లారపు నాగయ్య బ్యాంకు రుణ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ది తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నుంచి ఇంటిపై రుణం తీసుకున్న నాగయ్య కుటుంబం, దశలవారీగా రుణాన్ని చెల్లిస్తూ వచ్చినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వడ్డీ పెరిగి రుణ భారం అధికమైంది. రెండు నెలల క్రితం అప్పుచేసి లక్ష రూపాయల వరకు చెల్లించినా, బ్యాంకు అధికారులు ఇంటిని వేలంపాటలో చేర్చి అనంతరం తాళం వేసినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. నలుగురు ఆడపిల్లలతో ఉన్న కుటుంబం అద్దె ఇంటికి మార్చాల్సి వచ్చింది. సొంత ఇంటికి తాళం వేయడాన్ని భరించలేక నాగయ్య తీవ్ర ఆవేదనకు గురై, ఈ నెల 17వ తేదీ బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు మతి చెందినట్లు భార్య మల్లారపు రమణమ్మ తెలిపారు. భర్త దహనక్రియలు, కర్మక్రియలు సొంత ఇంట్లో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని, అలాగే మానవతా దక్పథంతో ఇంటిపై ఉన్న రుణాన్ని మాఫీ చేసి ఇంటిని తిరిగి అప్పగించాలని ఆమె బ్యాంకు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌లను చేతులెత్తి వేడుకున్నారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది. కాగా దళిత సామాజికవర్గానికి చెందిన నాగయ్య పార్థివ దేహానికి పలు దళిత సంఘాల నాయకులు నివాళి అర్పించి, ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు పేర్కొన్నారు.



టౌన్‌బ్యాంక్ సీజ్ చేసిన ఇల్లు ఇదే..

10 లక్షలు అప్పు తీసుకున్నారు : టౌన్ బ్యాంక్

ఎస్‌టి నగర్ చెందిన నాగయ్య ఇంటి పత్రాలు తాకట్టు పెట్టి పది లక్షలు లోన్ తీసుకున్నారు. ఆయన సకాలంలో రుణం చెల్లించకపోవడంతో అనేక సంవత్సరాలుగా నోటీసులు జారీ చేస్తూనే ఉన్నాం. రెండు నెలల క్రితమే నాగయ్య కుటుంబ సభ్యులు ఇల్లు ఖాళీ చేసి టౌన్ బ్యాంకుకు వచ్చి తమ ఇంటిని వేలం వేసి బ్యాంకు అప్పు తీర్చుకొని , మిగిలితే తమకు ఇవ్వాలని కోరారు. గత పది సంవత్సరాల క్రితమే నాగయ్య రుణం తీసుకున్నారు. నాగయ్య తాము వేధింపుల వల్ల చనిపోలేదని టౌన్ బ్యాంకు రికవరీ అధికారులు పేర్కొన్నారు.



నారా ప్రశాంత్ తల్లి సుహాసిని చిత్రపటానికి నివాళి అర్పిస్తూ...

నారావారిపల్లిలో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - చంద్రగిరి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారివారిపల్లెలో బంధువులను, గ్రామస్తులను ఆయన సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. నారావారిపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీప బంధువు అయిన నారా సుహాసిని ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. దీంతో సీఎం సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నావారిపల్లెకు విచ్చేసారు. ఆమె హైదరాబాదు నుంచి రేణిగుంట విమానశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి కారులో ఉదయం 11 గంటలకు నారావారిపల్లెకు చేరుకున్నారు. నారావారిపల్లెలోని నారా ప్రశాంత్ ఇంటికి వెళ్ళి మృతి చెందిన నారా ప్రశాంత్ తల్లి సుహాసిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నారా ప్రశాంత్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆనంతరం బంధువులతో, గ్రామస్తులతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుపుకున్నారు. నారా భువనేశ్వరి రానున్నడంతో ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి నారావారిపల్లెకు చేరుకుని మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సతీమణి, పిల్లలను ప్రత్యేకంగా యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, పిల్లలతో సరదాగా మాట్లాడారు అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

టిడిపి సీనియర్ నేత ఎన్టీఆర్ రాజు మృతి

ప్రజాశక్తి -తిరుమల

టిడీపీలో విషాదం చోటుచేసుకుంది. పార్టీ సీనియర్ నాయకుడు, టీటీడీ మాజీ సభ్యుడు రామచంద్రరాజు (ఎన్టీఆర్ రాజు) బుధవారం ఉదయం కన్నుమూశారు. తిరుపతిలోని తన నివాసంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్టీఆర్ వీరాభిమానిగా పేరుపొందిన ఆయన, పార్టీలో కీలక నేతగా వ్యవహరించారు. ఆయన మృతిపట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.


విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంచుకొని విద్యార్థి దశ నుంచి శాస్త్రవేత్తల దశకు చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి అన్నారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి 90 ప్రదర్శనలను ప్రదర్శించారు. వ్యక్తిగత, గ్రూపు, ఉపాధ్యాయ విభాగాలలో సెవెన్ థీమ్స్ ప్రదర్శించారు. భవేష్ (తొండమనాడు, జడ్పీహెచ్ ఎస్), లిఖిత(శ్రీకాళహస్తి బాలికల ఉన్నత పాఠశాల, విష్ణువర్ధన్ (వేడం ఉన్నత పాఠశాల), చెంచు పవన్, చెంచు హర్ష (వెలంపాడు ఉన్నత పాఠశాల), లక్షిత హాసిని(జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి), వర్ష, హాసిని (ఉన్నత పాఠశాల పానగల్) ఉపాధ్యాయుభాగం నుంచి డాక్టర్ ఎన్ .సుబ్రహ్మణ్య శర్మ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముచ్చివోలు) విజేతలుగా నిలిచారు. మండల స్థాయిలో ఎంపికైన వీరు జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారు. హెచ్ఎం తీగల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు టీటీడీకి తీరని ద్రోహం చేస్తున్నారు: కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీకి తీరని ద్రోహం చేస్తున్నారని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. పద్మావతి పురంలోని కరుణాకర్ రెడ్డి నివాసం వద్ద బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టూరిజం పేరుతో టీటీడీ భూమిని ఒబెరాయ్ గ్రూప్ కు కట్టబెట్టడం దారుణం అన్నారు. అలిపిరికి అతి సమీపంలో ఈ భూములు కేటాయించారని, ఈనెల 11 తేదీ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని, 13న జీవో ఇచ్చారు. గతంలో టూరిజం స్థలంలో హోటల్ నిర్మాణానికి అనుమతిస్తే గగ్గోలు పెట్టిన వారు, ఇప్పుడు టూరిజం భూమిని టీటీడీ తీసుకుని, టీటీడీ స్థలాన్ని టూరిజం పేరుతో ప్రవేటు వాళ్లకి ఇవ్వడం విడ్డూరం అన్నారు. టూరిజం స్థలం ఎకరా 90 లక్షలు మార్కెట్ వాల్యూ ఉంటే టీటీడీ స్థలం గజం 49 వేలు, ఎకరా 26కోట్ల రూపాయలు విలువ చేసే 20 ఎకరాలు కేటాయించారు. రూ. 460 కోట్ల విలువైన భూములు అప్పనంగా దోచిపెట్టారని, బహిరంగ మార్కెట్ లో దీని విలువ 3వేల కోట్లు ఉంటుందని అంచనా అన్నారు. టూరిజం నుంచి టీటీడీ తీసుకున్న స్థలం విలువ 18 కోట్లు మాత్రమేనని,460 కోట్ల రూపాయలు భూములు ఎలా దోచిపెట్టారు?అని ప్రశ్నించారు. పరకామణి దొంగతనం కంటే అతి పెద్ద దోపిడీ అని విమర్శించారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

సంస్కృత వర్సిటీలో లైంగిక వేధింపుల నివారణపై వర్కుషాపు

ప్రజాశక్తి - క్యాంపస్

జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం తిరుపతిలో 'మహిళా విభాగం, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐ.సి.సి) సంయుక్త ఆధ్వర్యంలో బాలికలకు, మహిళా అధ్యాపకులకు, సిబ్బందికి 'లైంగిక వేధింపులు - నివారణ - పరిష్కారాలు' అంశంపై అవగాహనా వర్కుషాపు బుధవారం జరిగింది. విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ వెంకటనారాయణ రావు, ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, డీన్ అకడమిక్ అఫైర్స్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మీరా రాఘవేంద్ర (ఉమెన్ ఇనిషియేటివ్) హాజరై పిపిపి ఏర్పాటు చేసి వివరించారు. ఐసిసి సభ్యురాలు డాక్టర్ పి.శ్వేత, ఉమెన్స్ సెల్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఆర్‌జె రమాశ్రీ పాల్గొన్నారు.

దళితుల బాట ఆక్రమణను తొలగించండి : సిపిఎం

ప్రజాశక్తి - పిచ్చాటూరు

పిచ్చాటూరు మండలం ఓబుల్ రాజు కండ్రిగ దళితుల బాట ఆక్రమణను తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ఎంఎల్ఎ ఆదిమూలానికి విజ్ఞప్తి చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. గోవర్ధనగిరి రెవెన్యూలో సర్వేనెంబర్ 66 ,67 లో దళితులకు తమ సాగుభూముల్లోకి వెళ్ళడానికి బాట వేసి ప్రభుత్వం ఇచ్చిందని, అయితే వైసిసి నాయకుడు బాలాజీనాయుడు దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేసి దళితులు సాగుభూముల్లోకి వెళ్లనీకుండా అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని విమర్శించారు. అలాగే జానకిరామశెట్టి పట్టా భూమి ఒకటిన్నర ఎకరానూ ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నాడన్నారు. బాలాజీనాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులరాజుకండ్రిగ దళితులు మాతయ్య, రమేష్‌బాబు, జానకిరామ్‌శెట్టి పాల్గొన్నారు.

బాలాజీ రైల్వే డివిజన్‌కు పెన్షనర్ల సహకారం అవసరం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పెన్షనర్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గుంతకల్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వల్లి అన్నారు. ఆలిండియా పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో రైల్వే కాలనీలోని పెన్షనర్స్ హోంలో పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వల్లి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాలాజీ డివిజన్ సాధన సమితి సంస్థాగత కన్వీనర్ కుప్పాల గిరిధర్ బాలాజీ మాట్లాడుతూ గుంతకల్ డివిజన్ పరిధి విస్తారంగా ఉన్నందున తిరుపతిలో ప్రత్యేక బాలాజీ డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ ఏర్పాటుకు పెన్షనర్లు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెన్షనర్స్ హోం అభివృద్ధికి రూ.25వేలను విరాళంగా అందించారు. సికింద్రాబాద్‌కు చెందిన సిసిఎం రవిపాడే హాజరై 85-95 సంవత్సరాల వయస్సు గల పెన్షనర్లను సన్మానించారు. స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణ హాజరయ్యారు. కె.కలాదర్, ఎ.పరమేశ్వరరాజు, కె.కేశవులు, ఎం.అశోక్, వెంకటముని, ఓబుల్‌రాజు సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు 175 మంది పెన్షనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని స్నేహపూర్వక వాతావరణాన్ని ఆస్వాదించారు.

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తిరుపతి నియోజకవర్గం ఇన్‌ఛార్జి సుగుణమ్మ అన్నారు. ఎల్ఐసి రోడ్డులోని సంఘం భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించి, విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, సహాయ ట్రెజరీ అధికారి పార్థసారథి, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ ఎస్.వెకంకటేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.జయరామనాయుడు పాల్గొన్నారు. 75 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.





హెల్మెట్ శిక్ష కాదు..భద్రత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

హెల్మెట్ అనేది శిక్ష కాదని, మీ జీవితానికి, మీ కుటుంబ సభ్యులకు ఇచ్చే ఒక భద్రత అని తిరుపతి పోలీసులు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, ద్విచక్ర వాహనదారుల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో హెల్మెట్ ధారణపై విస్తత అవగాహన చేపట్టారు. 'నో హెల్మెట్- నో పెట్రోల్..హెల్మెట్ వేసుకొని ప్రమాదాలను నివారించండి" అనే నినాదంతో, ట్రాఫిక్ సీఐ సంజీవి నేతత్వంలో ట్రాఫిక్ సిబ్బంది మొబైల్ అవగాహన వాహనం ద్వారా నగరమంతా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే ప్రాణనష్టం, కుటుంబాలపై పడే ప్రభావం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన ప్రాముఖ్యతపై చైతన్యం కల్పిస్తున్నారు.

చేతులు జోడించి మొక్కుతాం హెల్మెట్ ధరించండి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల స్వామి వారు తమకు ఎంత ముఖ్యమో... స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల క్షేమం కూడా అంతే ముఖ్యమని తిరుమల ట్రాఫిక్ పోలీసులు అన్నారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో తమ వద్ద హెల్మెట్ ఉన్నా ధరించకుండా ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనదారులను మోకాళ్ల మెట్ల వద్ద అదుపులోకి తీసుకున్నారు. హెల్మెట్ ధరించకుండా వెళ్తే కలిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం ద్విచక్ర వాహన దారులను చేతులు జోడించి ప్రాధేయపడి హెల్మెట్ ధరించడం బరువు కాదు బాధ్యతగా భావించాలని సూచించారు.





మాట్లాడుతున్న ఎంపీడీవో పులి రామ్‌సింగ్

పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు: ఎంపీడీవో

ప్రజాశక్తి -రామచంద్రాపురం: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాలలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో పులి రామ్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మూడో విడత సి రామాపురం గ్రామ పంచాయతీలలో సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపొందించుకోవడం కోసం స్వర్ణ భారతి యాప్‌లోనే ప్రజలు ఇంటి పనులు, కుళాయి పన్నులు, డిజిటల్ పేమెంట్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాలలో అభివృద్ధి పనులకు వినియోగించాలన్నారు. పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని, సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు బి చంద్రబాబు, సురేష్, శివ ప్రసాద్, మహేశ్వర, యూన్సీ, గౌతమి, వెన్నెల, ధన్య, సతీష్, శిరీష పాల్గొన్నారు.

ఘనంగా సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మండలం లోని వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు హాజ రయ్యారు. సుస్థిర వ్యవసాయం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం, హరిత శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోదాత్మక గణిత నమూనాలు, ఆరోగ్యం పరిశుభ్రత, నీటి సంరక్షణ, నిర్వహణకు సంబంధించిన ఇతి వృత్తాలలో విద్యార్థులు వివిధ నమూనాలను ప్రదర్శించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 20వ తేదీ నాయుడుపేట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాథ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుచ్చినాయుడు కండ్రిగ ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య పాల్గొన్నారు.



బుచ్చినాయుడు కండ్రిగలో

నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని ఎల్ఏ సాగరం జెడ్పి హైస్కూలులో బుధవారం మండల స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎల్ఏ సాగరం జెడ్పి హైస్కూలు విద్యార్థులు చక్రి శ్రీనివాస్, పుదూరు బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థి పి సింధుశ్రీలు వ్యక్తిగత పోటీల్లో గెలుపొందారు. గ్రూపు సైన్స్‌ఫెయిర్ పోటీల్లో నాయుడుపేట బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల, నాయుడుపేట బాలుర జెడ్పి హైస్కూలు, అన్నమేడు జెడ్పి హైస్కూలు, కాపులూరు జెడ్పి హైస్కూలు, ఎల్ఏ సాగరం జెడ్పి హైస్కూళ్ల విద్యార్థులు గెలుపొందారు. టీచర్స్ సైన్స్‌ఫెయిర్ పోటీల్లో అంబేద్కర్ పుదూరు గురుకులం ఉపాధ్యాయురాలు టి ఝాన్సి రాణి గెలుపొందారు. ఈ పోటీలోల గెలుపొందిన వారికి ఎంఈవోలు కె మాధవి, బి మునిరత్నం బహుమతులు అందించారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు ఈ నెల 20వ తేదీ నాయుడుపేట జెడ్పి హైస్కూలులో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు కె మీనాకుమారి, కె మనోజ్‌కుమార్, ఎస్ మధుసూదన్, ఎస్ మంజుల, సిహెచ్‌చలం బాబు, ఎస్ కవిత, ఎస్‌కె ఇస్మాయిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాయుడుపేటలో

చంద్రగిరి: మండల స్థాయి సైన్స్ ఫెయిర్ 2025-26 పోటీలు చంద్రగిరి మండలంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్ లలిత కుమారి, కె. భాస్కర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో చంద్రగిరి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర నూతన ఆవిష్కరణలతో తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, మండలంలోని అన్ని పాఠశాలల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - క్యాంపస్ : రామానుజపల్లి పంచాయతీలో పద్మావతీ మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం ప్రారంభించిన ప్రత్యేక శిబిరం బుధవారం కొనసాగింది. బుధవారం ఉదయం ఎకో సేవియర్స్ ఆఫ్ తిరుపతి సంస్థ వారి సహకారంతో ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం, సేకరణ డ్రైవ్, పునర్వినియోగ ఇంధనంపై అవగాహన సభ, ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం ప్రతి ఇంటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధానాలపై గ్రామస్తులకు వివరించారు.

సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి గిరిజన భవన్ వేదికగా నిర్వహించనున్న 8వ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని బంజారా జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలో ఏపీ కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్విని పొడపాటిని కలిసి ఆహ్వానం పలికే గోడపత్రికలను ఆవిష్కరించామన్నారు. ఈ నెల 20, 21, 22 మూడురోజుల పాటు 8వ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, కనుమరుగవుతున్న కళలను, సంప్రదాయాలను తెలపాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



పరీక్షా సామగ్రిని అందిస్తున్న దాతలు

ప్రజాశక్తి -రామచంద్రపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్ చిన్న బాబు కోరారు. కమ్మ కండ్రిగ లోని చేకూరి నాగమనాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు షాందాషాన పెండేషన్ ఆర్థిక సాయంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ విద్య, పరీక్ష సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు ఇప్పటినుండే సన్నద్ధం కావాలన్నారు. విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన వారిని ఎంఈవో వి మార్కండేయ నాయుడు, జయవేలు అభినందించారు. సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి ఎస్ సుబ్రహ్మణ్యం పెన్సిల్, పెన్స్, స్కేలు, జామెంట్రీ బాక్స్, ప్యాడ్, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, కే నరసింహారెడ్డి, రావిళ్ల గిరినాయుడు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దౌర్జన్యాన్ని అరికట్టాలి

సిపిఎం ఆధ్వర్యంలో నేడు నిరసన, ధర్నా



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కష్టించి కూడ బెట్టిన నగదుతో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు తమ స్థలమని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ము కాసే కోడూరుకు చెందిన రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యం చేస్తున్నాడని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కె. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలోని సర్వేనెంబర్ 13 లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో కలిసి వేణుగోపాల్ మాట్లాడారు. 2013లో కొచ్చి శేషగిరిరావు నుండి గాంధీపురం పంచాయతీ అవిలాల గ్రామ రెవెన్యూ లెక్క దాకల సర్వేనెంబర్ 13లో గల ఒక ఎకరా తొమ్మిది సెంట్లు భూమిలో 32 మంది ఫ్లాట్లు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు చేసిన ప్లాట్ లలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నం చేయగా కొంతమంది ఆకతాయి యువకులను వెంటబెట్టుకొని రామసుబ్బారెడ్డి స్థలం వద్దకు వచ్చి దౌర్జన్యం చేయడమే కాకుండా బెదిరింపులకు దిగడం, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను కూల్చివేస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం జరగని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. నేడు ఈ సమస్యపై ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్లాట్లదారులు రమేష్, నరసింహా, శంకర, కొండయ్య, అమర, మురగా రెడ్డి, శరణ పాల్గొన్నారు.

పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులకు డిఆర్డిఏ ఆధ్వర్యంలో 100 యూనిట్ల పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం గురుమూర్తి మాట్లాడుతూ ఒక యూనిట్ పెరటి కోళ్ల ధర రూ. 3100 రూపాయలు చెల్లించి తీసుకున్నారని తెలిపారు. 100 యూనిట్లకు రూ .3,10,000 నగదు చెల్లించామన్నారు. పెరటి కోళ్ల పెంపకం మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎం చిన్నబాబు, సి జనార్ధన్ చౌదరి, బండి విజయ్ కుమార్ రెడ్డి, గిరి నాయుడు, కే నరసింహారెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ జయకిషోర్, సీసీలు పార్వతి, సుధాకర్, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మి, అరుణ, హరిత, సంఘమిత్రలు మహిళలు పాల్గొన్నారు.

ఇండియా స్కిల్ రాష్ట్ర పోటీలకు 9 మంది విద్యార్థినులు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 15,16వ తేదీల్లో నిర్వహించిన స్కిల్ ఇండియా పోటీలు 2025, ఆన్లైన్ పరీక్షల్లో పాల్గొన్న 85 మంది విద్యార్థినులలో తొమ్మిది మంది జిల్లా స్థాయిలో ఎంపికయ్యారు. ఈనెల 19వ తేది విజయవాడలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న పోటీల్లో కాంపిటీషన్ వారు పాల్గొంటారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు టి నారాయణమ్మ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి తర్వాత నేషనల్ లెవెల్‌లో ఎంపికయ్యేలా కృషి చేయాలన్నారు. ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్, స్కిల్ డెవలప్‌మెంటు కో ఆర్డినేటర్ దీప, కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

పిచ్చాటూరు టిడిపి టౌను ప్రెసిడెంటుగా దొరైవేలు

వైస్ ప్రెసిడెంటుగా వేదమాణిక్యం



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పిచ్చాటూరు: పిచ్చాటూరు టిడిపి నాయకులతో ఆ పార్టీ అబ్జర్వర్ మల్లికార్జున బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పిచ్చాటూరు టౌన్ ప్రెసిడెం టుగా బిఎం దొరైవేలును, వైస్ ప్రెసిడెంటుగా వేద మాణిక్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మల్లికార్జున మాట్లాడుతూ టిడిపి పటిష్టతకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి పార్టీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమలో ఏఎంసి మాజీ ఛైర్మన్ డి ఇలంగోవన్‌రెడ్డి, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ.. స్వీయ రక్షణ

ప్రజాశక్తి- డక్కిలి (వెంకటగిరి): హెల్మెట్ ధరిస్తేప్రమాదాల నుండి రక్షించుకోవచ్చునిడక్కిలి ఎస్ఐ శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం డక్కిలిలో ఏర్పాటు చేసిన ' నోహెల్మెట్.. నో పెట్రోలు ' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మట్ ధరించకుంటే పెట్రోలు బంకుల్లో పెట్రోలు ఇవ్వరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం : దిచక్రా వాహన దారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదలను నివారించవచ్చు అని సిఐ. సంగమేశ్వరావు వాహనదారులుకు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించక పోవడం వల్ల జరిగే పరిణామాలను అయన తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపినా, హెల్మెట్ లేకుండా వాననం నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన దారులు హెల్మెట్ ధరించడం భారం కాదని, భాద్యత అన్ని అయన తెలిపారు. వీరి వెంట ఎస్ఐ అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

షణ్ముగం రెడ్డికి ఘన సన్మానం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చిత్తూరు జిల్లా టిడిపి నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపికైన షణ్ముగం రెడ్డిని పుత్తూరు టిడిపి నాయకులు, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, కలసి పెద్ద ఎత్తున సన్మానంచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి ఎస్ గణేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిసిఆర్ యుగంధర్, అశోక్ కుమార్, నాగేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలకు పరిష్కారం

అర్జీల స్వీకరణలో ఎమ్మెల్యే ఆదిమూలం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ప్రజల సమస్యలు ఎప్పట ికప్పుడు, ఎక్కడికక్కడ వేగంగా పరిష్కరించడానికే యువనేత, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నేతృత్వంలో బుధవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా వుందని కొనియాడారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు అందించారు. మొత్తం 73 అర్జీలు ఎమ్మెల్యే స్వీకరించారు. అందులో 25 అర్జీలు ఇంటి పట్టాలు, 24 రెవెన్యూ సమస్యలు, 24 పెన్షన్, శ్మశాన సమస్యలు ఉన్నట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం చిన్న సమస్యలను అక్కడే ఉన్న ఎంపీడీఓ, తహశీల్దారు, ఇతర శాఖలకు చెందిన అధికారుల ద్వారా తక్షణ పరిష్కారం చూపారు. పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం లోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అందులో భాగంగానే ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, తహశీల్దారు సుబ్రమణ్యం, డిప్యూటీ ఎంపిడిఓ రవి కుమార్, డీ ఈ గోపాల్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, మండలానికి చెందిన ఇతర శాఖల అధికారులు, ప్రజలు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

10వ జిల్లా అదనపు కోర్టు ఏపీపీగా గాలి శ్రీనివాసులు



ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి పదవ అదనపు జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు(ఏపీపీ)గా తిరుపతి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గాలి శ్రీనివాసులును నియమిస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గాలి శ్రీనివాసులు మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సంసందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ గల్లా సుదర్శన రావు, న్యాయవాదులు జె దేవరాజు, బి హరికృష్ణ, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఏ రాజశేఖర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పోలేరమ్మ ఆలయానికి రూ.4.18 లక్షల ఆదాయం



హుండీ ఆదాయం లెక్కిస్తున్న పోలేరమ్మ ఆలయ సిబ్బంది

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలోని పోలేరమ్మ ఆలయ హుండీ లెక్కింపు ద్వారా 4,18,159 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారి సుధీర్ తెలిపారు. బుధవారం పోలేరమ్మ ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఛైర్మన్ నానబాల సుబ్బా రావు ఆధ్వర్యంలో విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల వద్ద హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ మొత్తాన్ని పోలేరమ్మ అకౌంట్ ద్వారా బ్యాంకులో జమ చేసినట్లు ఈవో రవికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు నిత్యాకృష్ణారెడ్డి, ఆబోతుల బాబు, హైమావతి, మల్లాం రవికుమార్, మురళి, బాలు శెట్టి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నారాయణవనం మండల కేంద్రంలోని గ్రామ చావిడి వద్ద బుధవారం ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. విగ్రహానికి భారీ గజమాల వేసి హారతులు, చాక్లెట్లు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సెక్రెటరీ డి గోవిందస్వామి, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి మహేష్, సత్యవేడు బిఎస్పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కే ధనంజయులు, నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడివో ఎ గిడ్డయ్య అధ్యక్షతన మండల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి బుధవారం అవగాహన, శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి గురించి ఒకేసారి సమగ్ర డేటా సేకరించడానికి మొదలు పెట్టిందని, ఈ సర్వే ఉద్దేశం రాష్ట్రంలో ఉన్న అన్ని సోషల్ వెల్ఫేర్ రేషన్, పింఛన్, ఆరోగ్యశ్రీ, హౌసింగ్ లాంటి పథకాలను ఒకే 'ఫ్యామిలీ డేటాబేస్' ఆధారంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి యూనిక్ ఫ్యామిలీ ఐడి , ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ ఇచ్చి భవిష్యత్తులో ఒక్క డేటాబేస్ ద్వారానే అన్ని అర్హతలు, బెనిఫిట్లు నిర్ణయించే విధంగా వ్యవస్థను స్ట్రీమ్ లైన్ చేయడమే ఉద్దేశ్యం చెప్పారు. ఈ కేవైసీ యాప్ కోసంఅన్ని వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాకాడు: వాకాడు మండలంలో ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం స్త్రీ శక్తి భవనంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రణాళిక గురించి మండల సచివాలయ సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రతిభారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలాయపల్లి: ఏకీకృత కుటుంబ సర్వే ఆధారం గా సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీడీఓ నారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం లోని సమావేశ భవనంలో ఏకీకృత కుటుంబ సర్వే పై బుధవారం శిక్షణ ఇచ్చారు. జనవరి 12 వరకు ఈ సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ రామకృష్ణ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కోట: చిన్నతనం నుంచే సేవాభావం కలిగి తమిళనాడులో సాఫ్ట్‌వేరు ఉద్యోగం చేస్తూ అన్‌బిన్ సువండగల్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఆంధ్రాలోనూ సేవలు అందిస్తున్న మండలంలోని విద్యానగర్‌కు చెందిన భూపతి, మోహన్‌సాయి విద్యానగర్‌లోని నిరుపేదలకు, భిక్షగాళ్లు సుమారు 50 మందికి దుప్పట్లు, పండ్లు, బ్రెడ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పీపుల్ ప్రొటెక్షన్ సేవా సంస్థ మీజూరు మల్లి కార్జున్, బహుజన ఐక్య వేదిక నాయకులు పాలమల్లి పనబాక, హేమంత్, కుదురుకోటి, బహుజన యువనేత ఎంబేటి సాయి, నెల్లిపూడి రాహుల్ పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అన్ని దానాలలో అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు . బుధవారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న ఓం సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో , హోమ్ టేకర్ కల్యాణి , పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వెంకటగిరి ఏడిఏ అనసూయ కోట పట్టణంలోని ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు,అమ్మకాలు జరుపుతున్న రిజిస్టర్ వివరాలు పరిశీలించి ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రైం న్యూస్

బాలికల హాస్టల్‌లో సెల్‌ఫోన్లు చోరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఉమెన్స్ హాస్టల్ లోకి రహస్యంగా ప్రవేశించిన ఓ అగంతకుడు ఆరు సెల్‌ఫోన్లను చోరీ చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. భవాని సర్కిల్ సమీపంలోని ఫ్రెండ్స్, మహిత్ ఉమెన్స్ హాస్టల్‌లో బుధవారం తెల్లవారుజామున ఈ చోరీ జరిగింది. చోరుడు అటు ఇటు తిరిగిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఫ్రెండ్స్ హాస్టల్‌లో 4, మరో హాస్టల్లో 2 ఫోన్లు చోరీ చేశాడు. ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఫోన్లు చోరీకి గురికావడంతో బాధితులు ఈస్ట్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ సిబ్బంది అప్రమత్తం

తప్పిన భారీ సైబర్ మోసం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: నకిలీ సీబీఐ ఆఫీసర్ పేరుతో సీనియర్ సిటిజెన్‌కు బెదిరింపులు రావడంతో ఎస్‌బిఐ బ్యాంకు సిబ్బంది అప్రమత్తమై భారీ సైబర్ మోసాన్ని నిరోధించారు. పోలీసుల కథనం మేరకు తిరుపతిలో నివసిస్తున్న 66 సంవత్సరాల రిటైర్డ్ టీచర్‌కు ఫోన్ చేసిన ఒక వ్యక్తి, తాను సిబిఐ అధికారినని చెప్పుకొని, ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్ ద్వారా బెంగుళూరులో మహిళలకు అనుచిత సందేశాలు పంపించారని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని భయపెట్టాడు. వెంటనే బెంగుళూరుకు రావాలని చెప్పి మానసికంగా ఇటీవల ఒత్తిడికి గురి చేశాడు. తదుపరి దశలో ఫిర్యాదుదారుని వాట్సాప్ వీడియో కాల్‌లోకి తీసుకొని, ఇంట్లో ఎవరికీ ఈ విషయం చెప్పొద్దని, గదిలోకి వెళ్లి తలుపు లాక్ చేసి మాట్లాడాలని, ప్రతి రెండు గంటలకు గుర్తింపు మెసేజ్ పంపాలని, 'ప్రియారిటీ ఇన్వెస్టిగేషన్ ' పేరుతో బ్యాంక్‌లో ఉన్న డబ్బు వివరాలు వెల్లడించాలని ఆదేశిస్తూ పూర్తిగా భయభ్రాంతులకు గురి చేశారు. మీరు నిర్దోషి అని నిరూపించుకోవాలంటే డబ్బులు డిపాజిట్ చేయాల్సిందేనని నమ్మబలికిన సైబర్ నేరస్థుల మాటలను నమ్మిన ఫిర్యాదుదారు, ఇప్పటికే రూ.40 లక్షలు వివిధ సైబర్ నేరస్థుల ఖాతాల్లో జమ చేశాడు. అనంతరం మరింత మొత్తాన్ని ఆర్టీజిఎస్ ద్వారా పంపించేందుకు తిరుపతిలోని ఇస్కాన్ బ్రాంచ్, ఎస్‌బిఐ బ్యాంక్‌ను సంప్రదించాడు. ఇంత పెద్ద మొత్తాన్ని ఇతర రాష్ట్రాల ఖాతాలకు పంపించడానికి కారణంపై అనుమానం వ్యక్తం చేసిన బ్యాంక్ అధికారులు లీలా కృష్ణ, కృష్ణ రెడ్డి, ఫిర్యాదుదారుని వివరంగా ప్రశ్నించారు. మోసగాళ్లు సృష్టించిన భయం కారణంగా ఫిర్యాదుదారు నిజం చెప్పేందుకు తొలుత వెనుకంజ వేసినప్పటికీ, ఇది డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కావచ్చని గ్రహించిన బ్యాంక్ అధికారులు, వెంటనే లావాదేవీని నిలిపివేసి, ఫిర్యాదుదారుని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. దీంతో ఫిర్యాదుదారు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు నమోదు చేశాడు. ఎస్‌బిఐ బ్యాంక్ అధికారుల సమయస్ఫూర్తి, అప్రమత్తత వల్ల మరింత భారీ ఆర్థిక నష్టం జరగకుండా తప్పింది.

మలేషియాలో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు

- మలేషియా సైన్స్ యూనివర్శిటీ ప్రొఫెసర్ జియాంగ్ కౌన్యున్

ప్రజాశక్తి - క్యాంపస్: మలేషియాలో అనేక ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మలేషియా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ చియాంగ్ కౌన్యున్ పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో ల్యాబ్ మెటీరియల్ పై శిక్షణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ చియాంగ్ కౌన్యున్ బుధవారం పరిశీలించారు. మెటీరియల్ సైన్స్ పై ప్రామాణికత కలిగిన పరిశోధనలు సాగాలని ఆకాంక్షించారు. పరిశోధనలకు కేంద్రంగా ఉండే గొప్ప ప్రయోగశాలలో పరికరాల పనితీరులు మెరుగుపరచుకోవడం అవసరమన్నారు. ఎస్వి యూని వర్సిటీతో తాము అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి యత్నిస్తు న్నామన్నారు. ఈ మేరకు అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. తాను చీఫ్ ఎడిటర్‌గా ఉన్న మెటీరియల్ సైన్స్ ఇన్ సెమీ కండక్టర్ ప్రపోజల్స్ జర్నల్‌కు యూనివర్సిటీ నుంచి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పరిశోధన వ్యాసాలు పంపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చియాంగ్ కౌన్యున్‌ను శిక్షణా కార్యక్రమం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీ విజేత కేవీబీపురం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఎస్వీ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల మైదానంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుల డివిజన్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో కెవిబి పురం మండల ప్రభుత్వ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలవగా, శ్రీకాళహస్తి మండలం రన్నర్స్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన కె.వి.బి పురం జట్టు ఈ నెల 28వ తేదీ నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననుంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, త్రోబాల్ పోటీలను ఉపాధ్యాయులు ఉత్సాహంగా సద్వినియోగం చేసుకున్నారు.

రైతులకు అందు బాటులో యూరియా

- పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీహరి రెడ్డి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండలంలో అన్నదాతలకు యూరియా అందు బాటులో వుందని నెలబల్లి పిఎసిఎస్ చైర్మన్ ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ గోదాము నుండి రైతులకు యూరియాను బుధవారం 14 టన్నులు అందించారు. మండలంలో యూరియా కొరత ఎక్కడా లేదని ఆయన తెలిపారు. ఒక్క ఎకరానికి 3 బస్తాలు ఇస్తునమాన్ని అయన తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులు సూచనమేరకు, యూరియాను వాడాలని అయన చూసించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బందిలి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

గూడూరును జిల్లా కేంద్రం చేయాలి

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలని లయోలా కాలేజీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. అన్ని అర్హతలు వున్న గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలని వారు డిమాండు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక్క మాట చెబితే గూడూరు జిల్లాగా మారు తుందని రాష్ట్ర కాపునాడు సంఘం నాయకులు పేర్కొన్నారుసీ కార్యక్ర మంలో ఆ సంఘం కార్యదర్శి కంకణాల పెంచల్ నాయుడు, ఉప్పు రాము, పంటా శ్రీనివాసులురెడ్డి, కన్నా రాజేష్, వెంకటేశ్వరరావు, అబ్బు ప్రశాంత్, పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: కుల మతాలకు అతీతంగా పెన్షనర్లు అందరూ నిర్వహించే అతి పెద్ద పండుగ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం అని ఆ సంఘ అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పెన్షనర్స్ డే దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన పెన్షనర్స్ దినోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వేదికను ఏర్పాటు చేసిన భాస్కర్ రాజు సేవలను ప్రశంసించారు. వారికి నివాళులు అర్పిం చారు. పెన్షనర్స్ ఆశాజ్యోతి ధర్మ స్వరూప్ నకారా, జస్టిస్ చంద్రచూడ్ సేవలు గురించి యుగంధర్ రాజు, రవిశంకర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా 85 సంవత్సరాలు నిండిన సూపర్ సీనియర్ సిటిజన్ డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, 75 సంవత్సరాలను పూర్తి చేసుకున్న వివిధ శాఖలకు చెందిన 20 మంది సభ్యులను పుత్తూరు ఉప ఖజానా అధికారి సెల్వ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఏలుమలై, కౌన్సిలర్ జీవరత్నం నాయుడు, సంఘం కార్యవర్గ సభ్యులు జ్ఞాపికలు, హాట్ ప్యాక్, శాలువాలతో, పూల దండలతో ఘనంగా సత్కరించారు. సభ్యత్వం తీసుకున్న14 మంది నూతన విశ్రాంత ఉద్యోగులను శాలువాలతో అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమ నిర్వహణ విరాళ దాతలు చంద్రశేఖర్ రెడ్డి గుణశేఖర్ రెడ్డి, మార్టిన్ మురళి, శరవణన్, అరుణాచలం రెడ్డిలకు సభ కృతజ్ఞతలు తెలిపింది. విశ్రాంత ప్రధానో పాధ్యాయులు నారాయణ స్వామి, చారుమతి భోజన వితరణ చేశారు. ఈ సమా వేశానికి ప్రఖ్యాత చిన్న పిల్లల డాక్టర్ ఆర్ముగం , కుప్పయ్య, రామలింగం, కృపావరమ్మ, రామచంద్ర రాజు, రమేష్, వెంకట రమణయ్య, బాలసుబ్రమణ్యం వెంకట కృష్ణమ నాయుడు, మాలిని దేవి, రామమూర్తి రాజు, చంద్ర శేఖర వర్మ, వెంకటకృష్ణ, గుణశేఖర వర్మ, సిద్ధాలింగం పాల్గొన్నారు.

చంద్రగిరి: ఆఖిలభారత పెన్షన్ డే సందర్భంగా చంద్రగిరి పెన్షన్ భవనంలో సర్వీస్ పెన్షన్ , ఫ్యామిలీ పెన్షన్లకు సూపర్ సర్వీస్ పెన్షన్లకు 15 మందికి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో అధ్యక్షులు గురుమూర్తి రెడ్డి, కార్యదర్శి నరసింహ రెడ్డి, అసోసియేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జయ ప్రసాద్ , సీనియర్ సభ్యులు వెంకట రెడ్డి, సిద్ధారెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



సీనియర్ పెన్షనర్లను సన్మానించిన దృశ్యం

గూడూరు టౌన్ : రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, ప్రతి ఏటా పెన్షనర్ల దినోత్సవం అయ్యే ఖర్చును తాను భరిస్తానని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు డాక్టర్ సిఆర్‌రెడ్డి రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ వారి తండ్రి జ్ఞాపకార్థం రిటైర్డ్ ఉద్యోగులు 34 మందికి జ్ఞాపికలు అందించారు.

హెల్మెట్ లేకుంటే ఫైన్

జిల్లా రవాణా శాఖాధికారి మురళీమోహన్



అవగాహన కల్పిస్తున్న జిల్లా రవాణా శాఖాధికారి మురళీమోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): హెల్మెట్ లేకుండా రోడ్లపై ప్రయాణం చేస్తే అపరాధ రుసుములకు గురికాక తప్పదని, హెల్మెట్ ద్వారా ఎంతో రక్షణ ఉందని, ప్రతి ఒక్కరూ వాహన చట్టం ప్రకారం హెల్మెట్ ధారణ చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచించారు. బుధవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని రవాణా శాఖ కూడలిలో ద్విచక్ర వాహనదారులను ఆపి ప్రయోజనాలను వివరించారు. ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ పట్టకుండా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ మోటార్ వాహనాల సవరణ చట్టం 2019 ప్రకారం 194డి సెక్షన్ ద్వారా జరిమానాలు విధించడమే కాకుండా, వాహనదారుని లైసెన్సును మూడు నెలలపాటు సస్పెండ్ చేయడం చేస్తామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి తిరుపతి జిల్లా పరిధిలో అన్ని రకాల వాహనాలపై 8200 వాహనాలను తనిఖీ రసీదులు నమోదు చేసి రూ.8.2 కోట్ల రూపాయల అపరాధ రుసుం, పన్నులను వసూలు చేశామన్నారు. రహదారి భద్రత వైద్యురాలు పూజ వాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే సమయంలో ప్రమాదం జరిగితే తలలోని ప్రధాన భాగాలైన చిన్నమెదడు, మెడుల్లా అబ్లాంగేటకు దెబ్బ తగిలి ప్రాణాపాయం కలుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికార తెలుగు భాషా సంఘం సభ్యురాలు డాక్టర్ మస్తానమ్మ, సీనియర్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి వనం వెంకటసుబ్రహ్మణ్యం, ఎంవిఐలు శ్రీనివాసరావు, అతికానాజ్, మోహన్ కుమార్, వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.



తారురోడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే చొరవ..

తారు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి -రామచంద్రాపురం : మండలంలోని తిరుపతి -దేవలంపేట రాష్ట్ర రహదారిలో ప్రసన్న వెంకటేశ్వరపురం (పివిపురం) నుండి కుప్పం బాదురు వరకు డబుల్ రోడ్డుపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) చొరవతో తారు రోడ్డు నిర్మాణం చురుకుగా సాగుతోంది. పీవీ నుండి నాలుగు కిలోమీటర్లు కుప్పం బాదూరు వరకు వర్షాలకు రోడ్డు గుంతల మయం కావడంతో వాహన చోదకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. స్థానిక గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకురావడంతో వెంటనే రోడ్లు భవనాల శాఖ అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించారు. గుత్తేదారు బొల్లినేని శుభగిరి తారు రోడ్డు నిర్మాణాన్ని ఆర్ అండ్‌బి ఏఈ ధనలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలతో చురుకుగా సాగిస్తున్నారు. దీంతో వాహన చోదకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు.



చంద్రగిరిలో

ప్రకృతి వ్యవసాయం సాగు పరిశీలన

ప్రజాశక్తి -చంద్రగిరి : డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణలో భాగంగా మూడవ రోజు బుధవారం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని నారావారిపల్లి క్లస్టర్‌లో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నారావారిపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలులో ఉన్న ఏటీఎం, వరిలో ఏ గ్రేడ్, గ్రేడ్ మోడల్ పంటలు, కిచెన్ గార్డెన్స్‌ను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూర్యమండల మోడల్‌ను సందర్శించారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా ప్రకృతి వ్యవసాయం అమలును క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకుని, శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ప్రాయోజికంగా అన్వయించుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం, ఏడీడీ డీపీఎం పట్టాభి రెడ్డి , టీమ్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపస్ : ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం పేర్కొన్నారు. జిల్లాలో 20 మండలాల్లో పనిచేస్తున్న రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) కార్యకర్తలకు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం వేమూరులో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న దామ అయ్యప్ప నాయుడు వ్యవసాయ క్షేత్రాలను డీపీఎం ఆధ్వర్యంలో సందర్శించారు. రైతు అయ్యప్ప నాయుడు సాగు చేస్తున్న విధానంపై వివరించారు. నారావాలపల్లిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ మోడల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, భానుమూర్తి, యంటి శ్రీదేవి, 150 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, భవిష్యత్తులో ఇవ్వబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే 2025ను చేయడానికి సంకల్పించిందని, ఈ సర్వే ద్వారా ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని 100 శాతం ఈ కేవైసీ ద్వారా సేకరించి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డును ఇవ్వనున్నట్లు జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి జివి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సర్వే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జరగడానికి సచివాలయ సిబ్బందికి తగిన శిక్షణ ఇస్తామన్నారు. గురువారం నుండి ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజలకు అందే సంక్షేమ పథకాలను కొనసాగించాలంటే ఈ సర్వే కీలకమన్నారు. ప్రజలు సచివాలయ సిబ్బందికి సహకరించి సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజనల్ అభివృద్ధి అధికారి, శ్రీకాళహస్తి రూరల్ మండల అభివృద్ధి అధికారి, శ్రీకాళహస్తి రూరల్ మండల గ్రామ వార్డు సచివాలయాల అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌వియూలో కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భూగర్భశాస్త్ర విభాగంలో రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవం సెనేట్ హాల్లో కేంద్ర భూగర్భజల బోర్డు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తిరుపతి జిల్లాలోని జలమయ స్థావరాలపై ప్రత్యేక ప్రాధాన్యతతో భూగర్భ జల అభివృద్ధి, నిర్వహణ పద్ధతులు' అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన యస్వీయూ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు మాట్లాడుతూ భారతదేశంలో జల నిర్వహణ ప్రణాళికలు కొత్త తరహాలో సాగుతున్నాయని, చైనాలోని దక్షిణ ప్రాంతంలో నీటి నిర్వహణ కోసం ఆ ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చుచేసిందని, సాంకేతికంగా ఆ దేశం అభివృద్ధి చెందినా నీటి నిర్వహణ కోసం ఇబ్బందులు పడుతుందని చెప్పారు. భూగర్భ జలవనరుల సంస్థ రీజినల్ డైరెక్టర్ , హైద్రాబాద్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ భూగర్భజలాలను సంరక్షించే లక్ష్యంతో ముందుకు సాగుతు న్నామని, కాలుష్యం లేని నీటిని తీసుకోవడం వల్ల చాలా అనారోగ్యాలు తగ్గుతాయని, ఆయా ప్రాంతాల్లో నీటి సంరక్షణపై రకరకాల మార్గాలు వున్నాయని, వాటిని తెలుసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.గోదావరి బేసిన్ లో భూగర్భ జలాలు రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జియాలజీ విభాగం అధ్యక్షులు ఆచార్య డి. మధు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు ఆచార్య సుధారాణి, రీసెర్చ్ సైంటిస్ట్ లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుప్పావై ప్రవచనాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుండి ప్రముఖ ప్రవచనకర్త సి.గోవింద స్వామి ఆధ్వర్యంలో ఆండాళ్ రచించిన తిరుప్పావై ప్రవచనాలు భక్తిశ్రద్ధలతో. నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు బుధవారం తెలిపారు. జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు ఈ ప్రవచనాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘన నివాళి

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని మిట్టూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొడవ కంటి రమేష్ నాయుడు, వెంకటముని నాయుడు చిత్రపటాలకు స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు, టిడిపి యువ నేత పులివర్తి వినిల్ నివాళులర్పించారు. బుధవారం కర్మ క్రియలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి, మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు ప్రసాద్ చౌదరి, బండి విజయ్ కుమార్ రెడ్డి, జగదీష్ చౌదరి, ఆర్ గిరి నాయుడు, కే సోమశేఖర్ నాయుడు, అర్జున్ నాయుడు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, వర్సిటీల అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలని, ఎస్వీయూలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ బుధవారం విసి ఆచార్య టాటా నర్సింగరావుకు ఏఐఎస్ఎఫ్ నేతల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని , పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబ ర్సుమెంటు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని, కామన్ ఎంట్రెన్స్ పీజీ సెట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, గత రెండు సంవత్సరాలు పైగా శ్రీ వేంకటేశ్వర యూనివర్సి టీలో వామన్ రావు భవన్, ప్రకాశం భవనంలో సమస్యలు వున్నా పట్టించుకో లేదన్నారు. విద్యార్థి నులు కనీసం మౌలిక సౌకర్యాలు మరుగు దొడ్లు సరిగ్గా లేకపోవడం వర్సిటీకి సిగ్గు చేటన్నారు. వర్సిటీలు ర్యాగింగ్‌కు అడ్డాగా మారుతున్నా వాటిపై చర్యలు తీసుకుపోవడం సరికాదన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించ కపోతే వర్సిటీ బంద్‌కి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి. ప్రవీణ్ కుమార్, వర్సిటీ నాయకులు చిన్న, నగర అధ్యక్ష ,కార్యదర్శులు హరికృష్ణ, వినయ్ పాల్గొన్నారు.



యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి మండలంలో స్వర్ణముఖి నది పరిధిలో ఇసుకాసురులు రోజు రోజుకి ఇసుక అక్రమ రవాణా పెరిగిపోతోంది. ఇసుక అక్రమ వ్యాపారం మూడు లారీలు... ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతోంది. తెల్లవారింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా అవుతోంది. దీన్ని నియంత్రించాల్సిన కొందరు అధికారులు కళ్లు మూసుకోవడంతో వేల టన్నుల ఇసుక పక్కదారి పడుతోంది. దోచుకునే వారికి దోచుకున్నంత అన్న చందంగా.. కళ్లముందే అక్రమ దందా సాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. చంద్రగిరి మండలంలో అక్రమార్కులకు ఇసుక కాసులు కురిపిస్తోంది. చంద్రగిరి మండలంలో స్వర్ణ ముఖి నది ప్రాంతంలో జెసిబి యంత్రాలతో నీటి ప్రవాహం ఉన్నప్పటికీ ఇసుకను తోడేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా జెసిబి లతో గుంతలు తవ్వేస్తూ ఇబ్బంది కలిగిస్తున్నారని చుట్టుపక్కల గ్రామస్తులు వాపోతున్నారు. ఇసుక అక్రమ రవాణా కోసం ఇటీవల లోకల్ నాన్ లోకల్ అంటూ ఇరు వర్గాల మధ్య ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. గతంలో ఇసుక కోసం తవ్విన గుంతలో పడి ఓ విద్యార్థిని మరణించాడు. అధికారులు స్పందించి జెసిబి లతో ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పారదర్శకత పాటించాలి

-డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఎన్‌యంయంఎస్ పను హాజరులో పారదర్శకత పాటించాలని డ్వామా పథక సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. వరవ కాలువ పనులను పథక సంచాలకులు పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ పది మంది శ్రామికులు గ్రూపులుగా ఏర్పడి నిర్ణీత కొలత ప్రకారం పనులు చేసి రోజుకు 307 రూపాయలు వేతనం పొందుతూ, వారానికి 1842 రూపాయలు, వంద రోజులకు 30,700 రూపాయలు వేతనం పొంది ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని సూచించారు. ఫారం ఫాండ్‌లు తవ్వుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. ఎన్‌యంయం ఎస్ హాజరులో వంద శాతం పారదర్శకత పాటించాలని ఆదేశించారు. శ్రామికుల ఫొటోలు మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలించి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఉపాధి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ యం వెంకటరత్నమ్మ, అదనపు కార్యక్రమాధికారులు డి చంద్రశేఖర్ రాజు, ఏ దేవరి, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, రవీంద్రుడు, ఉపాధి శ్రామికు లు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఈ నెల 21వ తేదీ నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుచ్చినాయుడు కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ వై మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పల్స్ పోలియో నిర్వహణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసి విజయవంతం చేయాలన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య సిబ్బంది, టీచర్లు, సచివాలయ సిబ్బంది, ప్రతి డిపార్టుమెంటు వారు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.